R. REPUBLIC HINDUSTAN

# రిపబ్లిక్ హిందుస్థాన్


తెలుగు దినపత్రిక

పేజీలు : 4
వెల : 5/-

సంపుటి : 1 ఆదిలాబాద్ సంచిక : 305 శనివారం 24 మే 2025

COMBO OFFER
Two Websites at Just ₹9900/-
• Responsive website
• CMS E-PAPER + MAIN WEBSITE
• AI AUTOMATIC CONTENT WRITER (NEWS • OTHERS CONTENT)
• EARN MONEY WITH GOOGLE ADSENSE
at Just ₹9900/-
8985614333
Powered by: WEB39.IN

- అలకలు , బహిరంగ విమర్శలు, బాహాబాహీ బలప్రదర్శనలు సర్వసాధారణం.
- ఇన్ని జరిగినా, జరుగుతున్నా.. తెలంగాణలో రేవంత్ సారథ్యంలో అధికారం చేపట్టి అలా ముందుకు సాగుతోంది కాంగ్రెస్ ప్రభుత్వం.
- కొందరు రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు జీవన్ రెడ్డి నియోజకవర్గం అంటేనే హడలిపోతున్నారు.



# హస్తంలో వార్!

## కాంగ్రెస్‌లో సీనియర్లు వర్సెస్ జూనియర్లు..

**హైదరాబాద్**

తెలంగాణ కాంగ్రెస్ లో సీనియర్లు వర్సెస్ జూనియర్లు మధ్య వార్ పార్టీకి కొత్తకాదు. అలకలు , బహిరంగ విమర్శలు, బాహాబాహీ బలప్రదర్శనలు సర్వసాధారణం. ఇన్ని జరిగినా, జరుగుతున్నా.. తెలంగాణలో రేవంత్ సారథ్యంలో అధికారం చేపట్టి అలా ముందుకు సాగుతోంది కాంగ్రెస్ ప్రభుత్వం. తాజాగా కరీంనగర్ జిల్లా జగిత్యాల నియోజకవర్గంలో జరుగుతున్నరాజకీయ రచ్చ సీఎం రేవంత్ రెడ్డికి కొత్త తలనొప్పిగా మారింది. కొందరు రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు జీవన్ రెడ్డి నియోజకవర్గం అంటేనే హడలిపోతున్నారు. అక్కడ సొంతపార్టీలో? వర్గపోరులో తామెందుకు ఇరుక్కోవడం అనుకుని జగిత్యాలకు దూరంగా ఉంటున్నారు. తాజాగా మంత్రి పొంగులేటి ముందే జీవన్ రెడ్డి ఆగ్రహం చూసిన కాంగ్రెస్ నేతలకు పార్టీలో ఏం జరుగుతుందో అర్థంకాని అయోమయం నెలకొంది. ఇక మీ రాజ్యం.. మీరే ఏలుకోండి.. అంటూ పొంగులేటి ముఖంమీదే అనేశారు జీవన్ రెడ్డి. రాకరాక కాంగ్రెస్ కు అధికారం చేతికొస్తే ,అదేపార్టీలో ఉన్న సీనియర్ నేత జీవన్ రెడ్డి అలా అనేశారేంటి, ఆయన అంతలా రగిలిపోవడం వెనుక ఏం జరుగుతోంది అనే ఆసక్తి తెలంగాణ రాజకీయాల హీటెక్కిస్తోంది.తెంగాణ కాంగ్రెస్‌లో జీవన్ రెడ్డి వీహెచ్ తరువాత అంతటి సీనియర్ నేత, ఆరు సార్లు ఎమ్మెల్యేగా , ఓసారి ఎమ్మెల్సీగా గెలుపొందిన జీవన్ రెడ్డిని తెలంగాణ - మిగతా3లో



## కోటాలోనే విద్యార్థులు ఎందుకు చనిపోతున్నారు?

- ప్రభుత్వాన్ని నిలదీసిన సుప్రీం
- ఈ ఏడాది ఇప్పటికే 14 మంది విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకోవడాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు
- రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారంటూ నిలదీసింది.

## ఎన్నిసార్లైనా ప్రధానిని కలుస్తా..

# నిధులు తెస్తా

- మెదక్ జిల్లా అంటే ఇందిరమ్మ.. ఇందిరమ్మ అంటే మెదక్ జిల్లా
- ఎన్నికలప్పుడే రాజకీయాలు.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తాం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యం
- జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చింది
- భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచాం
- జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తాం



**సంగారెడ్డి**

ఎన్నికలప్పుడే రాజకీయాలు అని.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని అన్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఎన్నిసార్లైనా ప్రధాని మోదీని కలుస్తామని.. తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి అ న్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం జహీరాబాద్ హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఆపై కేంద్రీయ విద్యాలయం ప్రారంభించారు. అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ - మిగతా3లో




## రెండు రాష్ట్రాల రైతులకు మేలు చేయాలనేదే మా ఉద్దేశం

- వినియోగదారులకు మేలు రకమైన బియ్యం అందుబాటు ధరలో ఉండాలనేదే తమ ఉద్దేశం
- ఏపీలో జూన్ 12 నుంచి పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కింద సన్న బియ్యం
- "ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు ఉండాలి
- ఆస్తులు బదిలీ కావాల్సి ఉంది

## అటెన్షన్‌లో కేంద్రమంత్రులు



## ముంబైలో కేసుల పెరుగుదల

- అదే బాటలో తమిళనాడు, గుజరాత్
- దేశంలోని పలు రాష్ట్రాల్లోనూ కరోనా కేసులు నమోదు
- వేగంగా కొన్ని దేశాలలో కోవిడ్-19 కేసులు

# కవిత లేఖ ఉత్తదే

- కవిత లేఖ ఓ డ్రామా.. ఇది ఆ ఇద్దరి పనే!'
- కేసీఆర్ కుటుంబం మరో డ్రామాకు తెరలేపింది
- కేసీఆర్‌కు సలహా ఇచ్చే స్థాయిలో కవిత ఉందా?
- బీజేపీ పై ఎంతసేపు మాట్లాడాలో కవిత డిసైడ్ చేస్తదా?
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



## భారత్ అంటే ప్రపంచానికి తెలిసేలా చేశాం

- భారత సైన్యాన్ని మెచ్చుకున్న అమిత్ షా..
- ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, బీఎస్ఎఫ్, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అద్భుతంగా పనిచేశాయి
- గతంలో పాకిస్తాన్ ఆధ్వర్యంలో జరిగిన దాడులకు ఆయా ప్రభుత్వాలు తగిన సమాధానం ఇవ్వలేదు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆపరేషన్ విజయవంతమైంది

# ముంబైలో కేసుల పెరుగుదల



**ముంబై:** కరోనా మహమ్మారి మరోమారు విజృంభిస్తోంది. హాంకాంగ్, సింగపూర్‌తో సహా ఆసియాలోని కొన్ని దేశాలలో కోవిడ్-19 కేసులు వేగంగా పెరుగుతున్నాయి. భారతదేశంలోని పలు రాష్ట్రాల్లోనూ కరోనా కేసులు నమోదవుతున్నాయి. ఈ వివరాలను ఆయా రాష్ట్రాల అధికారులు మీడియాకు వెల్లడించాయి. మునుపటి వేవ్‌లతో పోలిస్తే మొత్తం కేసులు సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ, దేశంలోని ముంబై, చెన్నై, అహ్మదాబాద్‌తో పాటు పలు నగరాలలో కేసుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. మహారాష్ట్ర ఆరోగ్య శాఖ తెలిపిన వివరాల ప్రకారం ప్రస్తుత మే నెలలో ముంబైలో ఇప్పటివరకూ కొత్తగా 95 కేసులు నమోదయ్యాయి. జనవరి నుండి చూసుకుంటే మహారాష్ట్రలో మొత్తంగా 106 కేసులు నమోదయ్యాయి. ఇది గణనీయమైన పెరుగుదల అని నిపుణులు అంటున్నారు. మహారాష్ట్రలో ప్రస్తుతం 16 మంది కోవిడ్ బాధితులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇన్‌ఫెక్షన్ వ్యాపించకుండా ఉండేందుకు బాధితులను కెమ్ ఆస్పత్రి నుంచి సెవెన్ హిల్స్ ఆసుపత్రికి తరలించారని ది టైమ్స్ ఆఫ్ ఇండియా ఒక రిపోర్టులో వెల్లడించింది.

మరోవైపు ముంబై మహా నగరంలో ఇన్ఫ్లుఎంజా, శ్వాసకోశ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న రోగులకు కోవిడ్-19 పరీక్షలు నిర్వహిస్తున్నారు. కాగా ముందు జాగ్రత్త చర్యగా పూణేకు చెందిన వైద్యాధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. నాయుడు ఆసుపత్రిలో 50 పడకలను ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుతం నగరంలో ప్రభుత్వ ఆసుపత్రులలో కరోనావైరస్ యాక్టివ్ కేసులు లేవు. ఇటీవల 87 ఏళ్ల వృద్ధుడికి పాజిటివ్ వచ్చిందని, అయితే అతను వైద్య చికిత్సతో కోలుకున్నాడని పూణే మున్సిపల్ కార్పొరేషన్ ఆరోగ్య శాఖ అధికారి నీనా బోరాడే తెలిపారు. ఆస్పత్రులలో ప్రస్తుతం ఎటువంటి పరీక్షలు నిర్వహించడం లేదని, కేంద్ర మార్గదర్శకాల కోసం ఎదురు చూస్తున్నట్లు నీనా తెలిపారు.


తాజాగా తమిళనాడు, గుజరాత్, కేరళలో కొత్తగా కోవిడ్-19 కేసులు నమోదయ్యాయి. అలాగే పుదుచ్చేరిలో 12 కొత్త కేసులు నమోదయ్యాయి. చెన్నైలో ఇన్ఫ్లుఎంజాకు కారణమైన జ్వరాలు పెరుగుతున్నాయి. ఇవి కరోనా ఇన్ఫెక్షన్ అనుమానాలను పెంచుతున్నాయి. ప్రస్తుతానికి కర్ణాటకలో 16 యాక్టివ్ కేసులను నిర్ధారించగా, గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో కొత్తగా ఏడు కొత్త కేసులు నమోదయ్యాయి. వీరంతా ఇంటివద్దనే చికిత్స పొందుతున్నారు. వైద్యులు వీరి నుంచి శాంపిల్స్‌ను సేకరించి, ల్యాబ్‌కు పంపించారు. రిపోర్టుల కోసం ఎదురు చూస్తున్నారు.

# అటెన్షన్‌లో కేంద్రమంత్రులు




**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీకి వస్తున్నారంటే కేంద్ర మంత్రుల్లో గుండె దడ మొదలవుతుంది. ఆయన ఫైళ్లు పట్టుకుని మరీ వచ్చి రాష్ట్రానికి సంబంధించిన నిధులు, ప్రాజెక్టుల కోసం వస్తారు. అందుకే చంద్రబాబు ఢిల్లీ టూర్ అంటే కేంద్ర మంత్రులు ఆయన ఏ ప్రతిపాదనలు తీసుకు వస్తారోనన్న ఉత్కంఠ వారిలో నెలకొంటుందట. ఏ ముఖ్యమంత్రి కూడా ఢిల్లీకి ఇన్నిసార్లు వచ్చి తమ రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, నిధుల కోసం ప్రయత్నించడం లేదని, కానీ చంద్రబాబు మాత్రం నెలలో రెండు సార్లు ఢిల్లీకి వచ్చి తమను కలసి వినతులను సమర్పించి తమ పనులను సాధించుకు వెళుతున్నారని కేంద్ర మంత్రులే అనుకుం టున్నారట. చంద్రబాబు నాయుడు నేడు ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. మూడు రోజుల పాటు ఢిల్లీలోనే చంద్రబాబు ఉండనున్నారు. నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీకి బయలుదేరి వెళతారు. రేపు కేంద్ర మంత్రులను చంద్రబాబు కలవనున్నారు.కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో పాటు ఏడుగురు కేంద్ర మంత్రులతో శుక్రవారం భేటీ కానున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులపై చర్చించనున్నారు. దీంతో చంద్రబాబు వస్తున్నారని, అపాయింట్ మెంట్ కావాలని అడిగిన వెంటనే వారు పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు వివరాలను తెప్పించుకునే పనిలో ఉన్నారట.ముఖ్యంగా ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ల మద్దతు పైనే ఆధారపడి ఉంది. వీరిద్దరూ మోదీ కంటే ముందు నుంచి రాజకీయాల్లో ఉన్నవారు. రాజకీయ అనుభవం ఉన్న నేతలు మాత్రమే కాకుండా తమకు అవసరమైన వాటిని పట్టుబట్టి సాధించుకోవడంలో దిట్టలని పేరుపొందారు. ఇద్దరి నేతల అవసరాలు కూడా కేంద్రానికి ఉండటంతో అడిగిన వెంటనే అపాయింట్ మెంట్లు కూడా ఇచ్చేస్తున్నారు. అందులోనూ ఏపీ పరిస్థితి వేరు. అనేక హామీలు ఇచ్చి 2024 లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. రాష్ట్రంలో, కేంద్ర ప్రభుత్వంలో రెండు పార్టీలు కలసి ఉన్నాయి..అయినా ప్రజా సమస్యల పరిష్కారం ఇలా చేయొచ్చుగా సామరస్యంగానే చెప్పి... ఈ నేపథ్యంలో చంద్రబాబు తీసుకు వచ్చే ప్రతిపాదనలతో పాటు నిధుల విషయంలో కూడా చూసీచూడనట్లు వ్యవహరించాల్సి ఉంటుంది. చంద్రబాబు కూడా ఒక పట్టాన వదిలి పెట్టే రకం కాదు. ఆయన గత పర్యటనలో తనకు ఇచ్చిన హామీలను ఇంకా పెండింగ్ లో ఉండటాన్ని కూడా ప్రస్తావించి కేంద్ర మంత్రులను ఇరకాటంలో పడేస్తారు. అంతే కాదు సామరస్యంగా, సానుకూలంగా మాట్లాడుతూనే రాష్ట్ర ప్రయోజనాలకు అవసరమైన ప్రాజెక్టులను, నిధులను తీసుకెళ్లడంలో చంద్రబాబు నేర్పరి అని హస్తినలో టాక్. అందుకే చంద్రబాబు హస్తిన ప్రయాణం అంటే టీడీపీ పార్లమెంటు సభ్యుల హడావిడి అటుంచితే.. కేంద్ర మంత్రులు మాత్రం హై అటెన్షన్ లో ఉండాల్సిందేనట.

# భారత్ అంటే ప్రపంచానికి తెలిసేలా చేశాం




**ఢిల్లీ:** దేశ రాజధానిలో జరిగిన 22వ బీఎస్ఎఫ్ పదవి పురస్కార కార్యక్రమానికి హాజరైన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించారు. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, బీఎస్ఎఫ్, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అద్భుతంగా పనిచేశాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆపరేషన్ విజయవంతమైందన్నారు. గతంలో పాకిస్థాన్ ఆధ్వర్యంలో జరిగిన దాడులకు ఆయా ప్రభుత్వాలు తగిన సమాధానం ఇవ్వలేదని అమిత్ షా విమర్శించారు. కానీ 2014లో నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పరిస్థితి మారిందన్నారు. ఉగ్రవాద దాడులకు గట్టి సమాధానం ఇవ్వడమే కాదు, భారత్ అంటే ప్రపంచానికి తెలిసేలా చేశామన్నారు అమిత్ షా.

**ఉరీ, సర్జికల్ స్ట్రైక్**

2014లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఉరీలో జరిగిన దాడి దేశాన్ని కలచివేసింది. ఈ దాడిలో భారత సైనికులను ఉగ్రవాదులు దారుణంగా హతమార్చారు. దీనికి సమాధానంగా భారత సైన్యం మొదటిసారిగా శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లి సర్జికల్ స్ట్రైక్ నిర్వహించింది. ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేసింది. ఈ సర్జికల్ స్ట్రైక్ ప్రపంచవ్యాప్తంగా భారత సైన్యం శక్తిని చాటిచెప్పింది.

**పుల్వామా ఎయిర్ స్ట్రైక్**

ఉరీ దాడి తర్వాత, 2019లో పుల్వామాలో మరో దాడి జరిగింది. ఈ దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సమాధానంగా భారత వైమానిక దళం ఎయిర్ స్ట్రైక్ నిర్వహించి, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్ ద్వారా భారత్.. సాయుధ బలగాల సామర్థ్యాన్ని మరోసారి నిరూపించింది.

**పహల్గామ్ దాడికి, ఆపరేషన్ సిందూర్**

ఇటీవల పహల్గామ్‌లో పాకిస్థాన్ ఉగ్రవాదులు అమాయక పర్యాటకులను వారి మతం ఆధారంగా గుర్తించి హతమార్చారు. ఈ దారుణ ఘటనకు సమాధానంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు, ప్రధానమంత్రి మోదీ రాజకీయ దృఢత్వం కలిసి పనిచేశాయి. చివరకు ఈ ఆపరేషన్ విజయవంతంగా పూర్తైంది. ఈ సందర్భంగా ప్రపంచం మొత్తం ఇప్పుడు భారత సైన్యాన్ని ప్రశంసిస్తున్నాయని షా వెల్లడించారు.

**బీఎస్ఎఫ్ పాత్ర**

ఈ సందర్భంగా బీఎస్ఎఫ్‌ను అమిత్ షా మెచ్చుకున్నారు. భారతదేశానికి అత్యంత సవాలుతో కూడిన సరిహద్దులైన బంగ్లాదేశ్, పాకిస్థాన్ రక్షణ బాధ్యతను బీఎస్ఎఫ్‌కు అప్పగించినట్లు ప్రస్తావించారు. ఈ క్రమంలో బీఎస్ఎఫ్ ఆ బాధ్యతను అద్భుతంగా నిర్వర్తిస్తోందని అమిత్ షా అన్నారు. మీ సామర్థ్యంతో ఈ సరిహద్దులను గొప్పగా కాపాడారని షా కొనియాడారు. ఈ క్రమంలో ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం మరోసారి తన శక్తిని నిరూపించిందన్నారు. పహల్గామ్ దాడి తర్వాత, ప్రధానమంత్రి మోదీ తగిన సమాధానం ఇస్తామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఆ వాగ్దానాన్ని నెరవేర్చినట్లు చెప్పారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత సైన్యం ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసి పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇచ్చిందన్నారు కేంద్రమంత్రి అమిత్ షా.

## కోటాలోనే విద్యార్థులు ఎందుకు చనిపోతున్నారు?



ఇంటర్నెట్ డెస్క్: రాజస్థాన్‌లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. కోటాలోనే ఇవి ఎందుకు చోటుచేసుకుంటున్నాయంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఈ ఏడాది ఇప్పటికే 14 మంది విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకోవడాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు.. రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారంటూ నిలదీసింది. కోటా, ఐఐటీ ఖరగ్‌పుర్‌లకు చెందిన ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్యల కేసులను విచారించిన జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం.. ఎఫ్ఐఆర్ నమోదులో పోలీసుల వైఖరిని తప్పుపట్టింది. ఐఐటీ ఖరగ్‌పుర్‌కు చెందిన విద్యార్థి (22) ఆత్మహత్యకు సంబంధించిన కేసును సుప్రీం విచారించింది. మే 4న హాస్టల్ గదిలో ఉరివేసుకొని మరణించగా.. పోలీసులు మాత్రం మే 8న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేసు నమోదుకు నాలుగు రోజులు ఆలస్యం ఎందుకు అయ్యిందని సంబంధిత పోలీసు అధికారిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ కేసులను తేలికగా తీసుకోవద్దని, చాలా తీవ్రత కలిగిన అంశాలని పేర్కొంది. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలకు సంబంధించి మార్చి 24న ఇచ్చిన తీర్పును ప్రస్తావించిన న్యాయస్థానం.. ఇటువంటి కేసుల్లో ఎఫ్ఐఆర్ త్వరగా నమోదుచేయడం ఎంతో ముఖ్యమని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా పోలీసు అధికారి, ఐఐటీ ఖరగ్‌పుర్ తరఫు న్యాయవాది ఇచ్చిన వివరణలపై సుప్రీం ధర్మాసనం అసంతృప్తి వ్యక్తంచేసింది.

**పోక్సో చట్టం కింద దోషిగా తేలిన వ్యక్తికి ఏ శిక్షా వేయని సుప్రీంకోర్టు!**

కోటాలో నీట్‌కు సన్నద్ధమవుతోన్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకోగా.. ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడాన్ని ధర్మాసనం తప్పుపట్టింది. గతంలో న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ధిక్కరిస్తున్నారని, ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదని నిలదీసింది. సంబంధిత పోలీసు అధికారి విధి నిర్వహణలో విఫలమయ్యారని, కోర్టు ఆదేశాలను ఆయన పాటించలేదని పేర్కొంది. దీనిపై జులై 14 సదరు పోలీసు అధికారి హాజరై వివరణ ఇవ్వాలని సమన్లు జారీచేసింది. "రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారు? కోటాలోనే విద్యార్థులు ఎందుకు ఆత్మహత్య చేసుకుంటున్నారు? ఈ విషయంపై ఎందుకు ఆలోచించడం లేదు? అని రాజస్థాన్ ప్రభుత్వం తరఫు న్యాయవాదిని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. ఇందుకు న్యాయవాది బదులిస్తూ.. ఆత్మహత్యల కేసులను పరిశీలించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు.

## పాక్ ఆర్థిక వ్యవస్థపై దెబ్బకొట్టేందుకు భారత్ ప్రయత్నాలు

**ఇంటర్నెట్‌డెస్క్:**



పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఆవేదనతో రగిలిపోయిన భారత్.. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్ లోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేసింది. ఉగ్ర నాగులకు ఆశ్రయం కల్పిస్తున్న పాక్ పైనా చర్యలకు ఉపక్రమించింది. సింధు నది జలాల ఒప్పందం అమలును తాత్కాలికంగా నిలిపివేసింది. అఖిలపక్ష సభ్యులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, దాయాది చర్యలను తూర్పారబడుతూ.. దౌత్య మార్గాల్లోనూ ఒత్తిడి తీసుకొస్తోంది. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తే ఎలాంటి చర్యలకైనా వెనకాడబోమని పాకిస్థాన్‌కు పరోక్షంగా హెచ్చరికలు పంపుతోంది. ఈ క్రమంలోనే పాక్ ఆర్థిక మార్గాలను మూసివేసి, ఆ దేశ ఆర్థిక వ్యవస్థపైనా దెబ్బ కొట్టేందుకు భారత్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే దాయాదికి ఆర్థిక సాయం అందించే ప్రపంచ బ్యాంక్, ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎన్ఏటీఎఫ్)లను కలవాలని భారత్ యోచిస్తోంది. ప్రపంచ బ్యాంక్ 2 బిలియన్ డాలర్ల ఆర్థికసాయం చేస్తుందని పాక్ ఎన్నో ఆశలు పెట్టుకుంది. జూన్ నెలలో వరల్డ్ బ్యాంక్ దీనిపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో పహల్గాం దాడిని ఉటంకిస్తూ.. ప్యాకేజీపై పునరాలోచించాలని ప్రపంచ బ్యాంక్‌కు విజ్ఞప్తి చేసేందుకు భారత్ సిద్ధమవుతోంది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందన్న కారణంతో 2018 జూన్‌లో పాకిస్థాన్‌ను 'గ్రే జాబితా'లో చేర్చారు. దీంతో ప్రపంచ ఆర్థికసంస్థల నుంచి నిధులు మంజూరయ్యేవి కాదు. అయితే, ఉగ్రవాదం అణచివేతకు కృషి చేస్తామని హామీ ఇవ్వడమే కాకుండా.. ఉగ్రవాద సంస్థతో సంబంధం ఉన్న కొందరిని జైళ్లలో పెట్టడంతో.. 2022 అక్టోబర్‌లో పాక్‌ను ఆ జాబితా నుంచి తొలగించారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో పాక్‌ను మళ్లీ గ్రే జాబితాలో చేర్చాలని ఎఫ్ఏటీఎఫ్‌పై భారత్ తీవ్రంగా ఒత్తిడి తీసుకొస్తోంది. ఒకవేళ పాక్‌ను మళ్లీ ఆ జాబితాలో చేరిస్తే.. ప్రపంచ బ్యాంకు నుంచి రావాల్సిన 2 బిలియన్ డాలర్ల ప్యాకేజీ ఆగిపోయే అవకాశం ఉంది. మరోవైపు ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎమ్ఎఫ్) సంస్థ పాకిస్థాన్‌కు మే 9న 1 బిలియన్ డాలర్లు (సుమారు రూ.8,500 కోట్లు) ఆర్థికసాయం మంజూరు చేసింది. దీనిపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది.

## మహిళల హక్కుల్లో ప్రసూతి సెలవులు కీలకమైనవి..!



**ఇంటర్నెట్‌డెస్క్:** మహిళలకు ప్రసూతి సెలవులను దేశ అత్యున్నత న్యాయస్థానం మరోసారి సమర్థించింది. వారు మాతృత్వపు లబ్ధి, సంతానం పొందే హక్కుల్లో ఇవి అత్యంత కీలకమైనవని అభివర్ణించింది. ఏ సంస్థ స్త్రీలకు ఉన్న ప్రసూతి సెలవు హక్కును హరించలేదని న్యాయస్థానం వెల్లడించింది. తమిళనాడుకు చెందిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయినికి రెండో వివాహం అనంతరం బిడ్డకు జన్మనిచ్చేందుకు ప్రసూతి సెలవులను నిరాకరించారు. దీంతో ఆమె అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తన మొదటి వివాహం నుంచి ఇద్దరు బిడ్డలకు జన్మనివ్వడంతో.. తాజాగా మరోసారి ప్రసూతి సెలవులకు నిరాకరించినట్లు వెల్లడించారు. తమిళనాడు రాష్ట్ర నిబంధనల ప్రకారం తొలి ఇద్దరు పిల్లలకు మహిళలు ప్రసూతి లబ్ధిని పొందే అవకాశం ఉంది. తాను రెండో వివాహం చేసుకొన్న అనంతరం ప్రభుత్వ ఉద్యోగంలో చేరినట్లు ఆ ఉపాధ్యాయిని న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. అంతేకాదు.. తన రెండు కాన్పులకు ఎటువంటి ప్రసూతి సెలవులు వాడుకోలేదన్నారు. ఈ సందర్భంగా ఆమె తరఫున వాదిస్తున్న న్యాయవాది కేవీ ముత్తుకుమార్ స్పందిస్తూ.. ఆమె ప్రాథమిక హక్కులను హరించేలా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ఉందని పేర్కొన్నారు.

# కవిత లేఖ ఉత్తదే

**హైదరాబాద్:** వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్-బీజేపీలు కలిసి పోటీ చేస్తాయనే ఊహాగానాలు తెలంగాణ రాజకీయాలను కాస్త హీటెక్కించాయి. అయితే అది ఎట్టి పరిస్థితుల్లో జరగబోదని ఇరు పార్టీలు తేల్చేశాయి. ఈలోపు రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపుతూ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ఆయన కుమార్తె, ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ కలకలం రేపింది. అయితే ఈ లేఖపై కవిత లేఖపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. కేసీఆర్ కుటుంబం మరో డ్రామాకు తెరలేపిం దన్నారు. "కవిత లేఖ ఉత్తదే. కేసీఆర్‌కు సలహా ఇచ్చే స్థాయిలో కవిత ఉందా?. బీజేపీ పై ఎంతసేపు మాట్లాడాలో కవిత డిసైడ్ చేస్తదా?. కేటీఆర్ హరీష్ రావులే ఈ లేఖ తయారు చేయించారు. కవిత పేరుతో బయటకు వదిలారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కలసి పోటీ చేయడం ఖాయం. ఈ లేఖతోనే బీజేపీ, బీఆర్ఎస్ బంధం బయటపడింది. వరంగల్ సభతో బీఆర్ఎస్ పని అయిపోయిందని తేలిపోయింది. అందుకే ఈ డ్రామాలు" అని అన్నారాయన. మరోవైపు.. కేసీఆర్ కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ కీలక నేతలు స్పందించేందుకు నిరాకరించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కవిత లేఖపై స్పందించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీనియర్ నేత హరీష్‌రావును మీడియా కోరగా.. ఇద్దరూ స్పందించలేదు. ఓ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్ మైక్‌ను పక్కకు తోసేయగా.. హరీష్‌రావు మాత్రం కవిత లేఖపై త్వరలో స్పందిస్తామంటూ హడావిడిగా కారెక్కి వెళ్లిపోయారు.

కిందటి నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ ధూం ధాం సభ సక్సెస్ అయ్యిదంటూనే.. అది పార్టీ కార్యకర్తలను ఆకట్టుకోలేకపోయిందంటూ కొన్ని ప్రతికూల పాయింట్లను ఆమె లేఖలో ప్రస్తావించినట్లు నోట్



ఒకటి తెర మీదకు వచ్చింది. పైగా బీజేపీ గురించి తక్కువ మాట్లాడేసరికి ఆ పార్టీతో పొత్తు ఉండబోతుందనే ప్రచారం బలంగా సాగుతోందంటూ అందులో వివరణాత్మకంగా రాసి ఉంది.

కేటీఆర్, హరీశ్రరావు ఇంటికి వెళ్లి ఈ లేఖ తయారుచేశారు "బీజేపీపై మీరు రెండు నిమిషాలు మాత్రమే మాట్లాడటంతో భవిష్యత్తులో బీజేపీతో పొత్తు పెట్టుకుంటారనే ఊహాగానాలకు తావు ఇచ్చినట్లు అయింది. బీజేపీతో ఇబ్బంది పడిన నేను కూడా ఇదే అంశాన్ని కోరుకున్నా. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్‌పై నమ్మకం కోల్పోయిన వారు బీజేపీ మనకు ప్రత్యామ్నాయమవుతుందని అనుకుంటున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేయకపోవడంతో బీజేపీకి మనం సాయం చేశామనే కోణాన్ని కాంగ్రెస్ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది" అయితే ఆ నోట్ ఆమె రాసిందేనా? అనేదానిపై విదేశీ పర్యటన నుంచి తిరిగి వచ్చాకే ఓ స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

### కవిత లేఖపై అనుమానాలు: డీకే అరుణ

కేసీఆర్‌కు కవిత లేఖ లేఖ రాయాల్సిన అవసరం ఏముందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ ప్రశ్నిస్తున్నారు. అసలు ఆ లేఖ బయటకు ఎలా వచ్చిందని ప్రశ్నిస్తున్నారామె.

# హస్తంలో వార్!

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్‌లో ఇప్పుడు పట్టించుకునే నాథుడే లేదు. నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తల మద్దతు దండిగా ఉన్నా, హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న రాజకీయాలు జీవన్ రెడ్డికి మంటెక్కిస్తున్నాయి. గత ఎన్నికల్లో తనకు ప్రత్యర్థిగా పోటీ చేసి గెలిచిన బిఆర్ ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో బి?ఆర్ఎస్ వీడి హైదరా?బాద్‌లో రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆ రోజు మొదలు జీవన్ రెడ్డికి కంటిమీద కునుకులేదంటే అతిశయోక్తికాదు. నా ప్రత్యర్థినే , నా అనుమతి లేకుండా కాంగ్రెస్‌లోకి ఎలా చేర్చుకుంటారు. పార్టీ కోసం సర్వం త్యాగం చేసిన తనను కాదని, సంజయ్‌ను అందలం ఎక్కిస్తారా అంటూ జీవన్ రెడ్డి రగిలిపోతున్నారు. అనేక సందర్భాల్లో తన అసంతృప్తిని బహిరంగంగానే బయటపెట్టారు. రేవంత్ నాయకత్వంలో ఏర్పడ్డ ప్రభుత్వంలో సీనియర్లను పట్టించుకోవడంలేదంటూ రగిలిపోతున్నారు. ఇలా జగిత్యాల సిట్టింగ్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మధ్య పచ్చగడ్డి వేయకుండానే భగ్గుమంటోంది. ఆ సెగలు జగిత్యాలను రాజకీయలను మాత్రమేకాదు, ఏకంగా తెలంగాణ అంతటా వ్యాపిస్తున్నాయి. సిఎం రేవంత్ రెడ్డి సైతం జోక్యం చేసుకోవడానికి సాహసం చేయలేనంతలా వివాదం ముదిరిపోయింది.జీవన్ రెడ్డి ఆవేదన రెవంత్ రెడ్డి కోటరీకి పట్టడంలేదని విమర్శలు బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో రేవంత్ తీరుపై అసంతృప్తిగా



ఉన్న కొందరు మంత్రులు, సీనియర్లు జీవన్ రెడ్డికి మద్దతుగా ఏకమవుతున్నారట. ఇటీవల జీవన్ రెడ్డిని కలసి మంత్రి దామోదర రాజనర్సింహ చేసి వ్యాఖ్యలు ఆసక్తిగా మారాయి. జీవన్ రెడ్డి కాంగ్రెస్‌లో సీనియర్ నాయకుడు, పార్టీ కోసం ఎంతో చేశారు. కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డిని వదులుకోదంటూ మద్దతుగా నిలబడ్డారు. ఇలా రేవంత్ వర్గం మంత్రులు జీవన్ రెడ్డికి అంటి ముట్టనట్లు ఉంటే, సీనియర్లు మాత్రం మేమున్నామంటూ భరోసా ఇస్తున్నారట. ఇలాంటి టైంలో తాను స్పందిస్తే రెండు వర్గాలుగా మారి పరిస్దితి మరింత చేయిదాటుందని భావించిన రేవంత్ రెడ్డి వ్యూహాత్మక మౌనం వహిస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. మొత్తానికి బిఆర్ఎస్ నుంచి వస్తున్నారుగా రారమ్మంటూ సంజయ్ ను కాంగ్రెస్ లోకి ఆహ్వానించి, ప్రతిపక్షానికి షాకిచ్చామనే ఆనందం ఓవైపు, తీరా పార్టీలోకి వచ్చాక జరుగుతున్న అంతర్గత కుమ్ములాటలు , జీవన్ రెడ్డితోపాటు సీనియర్ల నుంచి వస్తున్న విమర్శలు రేవంత్ కి తలనొప్పిగా మారాయట.

## 29 నుంచి దోస్త్ సీట్ల కేటాయింపు

**హైదరాబాద్:** తెలంగాణలో డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం దోస్త్ - 2025 షెడ్యూల్ విడుదలైన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఫస్ట్ ఫేజ్ రిజిస్ట్రేషన్ల గడువు ముగిసింది. మరోవైపు వెబ్ ఆప్షన్ల గడువు కూడా పూర్తి కానుంది.మరికొన్ని గంటలు మాత్రమే ఉండటంతో? రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు వెంటనే ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు.దోస్త్ ఫస్ట్ ఫేజ్ కు సంబంధించి 87వేలకుపైగా విద్యార్థులు రిజిస్ట్రేషన్లుచేసుకున్నారు. వీరిలో 50 వేలకుపైగా మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఎంచుకున్నారు. మిగిలిపోయిన విద్యార్థులు కూడా ష్ట్రబిబిజూబ://టనీబబి.ఞణణ.ణనీల.తిని వెబ్ సైట్ లోకి వెళ్లి ప్రాసెస్ పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. మే 29వ తేదీన ఫస్ట్ ఫేజ్ సీట్లను కేటాయించనున్నారు.దోస్త్ 2025 ఫస్ట్ ఫేజ్ లో సీట్లు పొందే విద్యార్థులు మే 30వ తేదీ నుంచి ఆయా కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాలి. ఈ గడువు జూన్ 6వ తేదీతో ముగుస్తుంది. సీటు పొందిన కాలేజీలో రిపోర్టింగ్ చేయకపోతే? వారి సీటు రద్దు అవుతుంది. మొదటి సెమిస్టర్ తరగతులు జూన్ 30వ తేదీ నుంచి ప్రారంభవుతాయి.దోస్త్ ఫస్ట్ ఫేజ్ లో సీటు పొందే విద్యార్థులు ష్ట్రబిబిజూబ://టనీబబి.ఞణణ.ణనీల.తిని/లివశ్రీఞనీఎవ.టనీ వెబ్ సైట్ నుంచి అలాట్ మెంట్ కాపీని పొందవచ్చు. ఈ కాపీతో పాటు విద్యా అర్హత పత్రాలను సంబంధిత కాలేజీలో సమర్పించి అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది.తెలంగాణ దోస్త్ 2025 రెండో విడత కింద మే 30 నుంచి జూన్ 8 వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. మే 30 నుంచి జూన్ 9 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. జూన్ 13న సీట్ల కేటాయింపు ఉంటుంది. ఇక మూడో విడత ప్రక్రియ జూన్ 13 నుంచి షురూ అవుతుంది. ఇందుకు జూన్ 19వ తేదీని తుది గడువుగా నిర్ణయించారు. జూన్ 13 నుంచి 19 వరకు వెబ్ ఆప్షన్లు ఎంచుకోవాలి. జూన్ 23న సీట్ల కేటాయింపు ఉంటుంది.ఇంటర్ పూర్తి అయిన విద్యార్థులు డిగ్రీలో ప్రవేశం కోసం దోస్త్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. కాలేజీలను ఎంచుకోవాలి. వారి స్కోర్, రిజర్వేషన్ ఆధారంగా సీట్లను కేటాయిస్తారు. దోస్త్ రిజిస్ట్రేషన్ల ద్వారా తెలంగాణలోని ఉస్మానియా యూనివర్శిటీ, కాకతీయ యూనివర్శిటీ, పాలమూరు, మహాత్మగాంధీ, తెలంగాణ వర్శిటీ,చాకలి ఐలమ్మ, శాతవాహన వర్శిటీల పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలను కల్పిస్తారు.

## గ్రూప్, 2, 3 ఇంటర్వ్యూలకు కమిషన్ కసరత్తు

**హైదరాబాద్ :** తెలంగాణలో ఏప్రిల్ నాటికి ఉద్యోగ నియామకాల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం భావించినా కోర్టు కేసులతో జాప్యం జరుగుతోంది.ప్రాధాన్యత క్రమంలో గ్రూప్ 1, 2, గ్రూప్ 3 ఉద్యోగాలను భర్తీ చేయాలని భావించినా ఆలస్యమైంది.గ్రూప్ 1 వ్యవహారం కొలిక్కి రావడంతో గ్రూప్2, 3 సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపడతారు.తెలంగాణ గ్రూప్ 1 నియామక ప్రక్రియ కొలిక్కి వస్తుడంటంతో మిగిలిన ఉద్యోగ నియామకాలను కొలిక్కి తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. గ్రూప్-1 సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిలిపివేయాలంటూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించడం, పిటిషనర్లకు న్యాయస్థానం జరిమానా విధించడంతో గ్రూప్1 సర్టిఫికెట్ వెరిఫికేషన్ తుది తీర్పుకు లోబడి నిర్వహించారు.గ్రూప్1 వ్యవహారంపై కమిషన్ వాదనలతో కోర్టులో న్యాయ వివాదం కొలిక్కి వచ్చిన వెంటనే టీజీపీఎస్సీ మిగిలిన ఉద్యోగ నియామక పరీక్షలకు సంబంధించిన కసరత్తు పూర్తి చేయాలని కమిషన్ భావిస్తోంది.తెలంగాణలో 2,171 గ్రూప్-2, 3 పోస్టుల భర్తీకి కమిషన్ కసరత్తు ప్రారంభించింది,. రాత పరీక్షల్లో జనరల్ ర్యాంకింగ్ ఆధారంగా అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన చేపట్టేందుకు పరిపాలన ప్రక్రియను టీజీపీఎస్సీ ఇప్పటికే పూర్తి చేసింది.ఉద్యోగ నియామకాల్లో రోస్టర్ పాయింట్లు, మొత్తం పోస్టుల సంఖ్య ఆధారంగా 1:11 నిష్ప త్తిలో అభ్యర్థుల జాబితా ప్రకటించనుంది. గ్రూప్2, గ్రూప్ 3 ఉద్యోగ నియామకాల ప్రక్రియ ఇప్పటికే ఆలస్యం కావడంతో వెంటనే చేపట్టడమో, గ్రూప్ 3 పోస్టింగుల ప్రక్రియ పూర్తయ్యాక చేపట్టాలనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది.783 గ్రూప్2 పోస్టుల భర్తీకి గతేడాది డిసెంబరు 15,16 తేదీల్లో రాత పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షలకు ,49,964 మంది హాజరయ్యారు. ఓఎంఆర్ పత్రాల్లో పొరపాట్లు చేయడం, బబ్లింగ్ సరిగా చేయకపోవడం వంటి కారణాలతో 13,315 మంది అభ్యర్థులను కమిషన్ అనర్హులుగా ప్రకటించింది.మరోవైపు గ్రూప్-2 పరీక్షలు పూర్తైన మూడు నెలల్లోపే జనరల్ ర్యాంకు జాబితా టీజీపీఎస్సీ ప్రకటించింది. పరీక్ష రాసిన వారిలో 2,36,649 మందికి వచ్చిన మార్కులతో జనరల్ ర్యాంకింగ్ జాబితాను ఈ ఏడాది మార్చి 11న విడుదల చేశారు?.గ్రూప్-3 రాత పరీక్షల జనరల్ ర్యాంకింగ్ కూడా ఇప్పటికే విడుదలైంది. గ్రూప్ 3లో 1,388 పోస్టుల భర్తీకి 2024 నవంబరు 17, 18 తేదీల్లో నిర్వహించిన రాత పరీక్షలకు 2,67,921 మంది హాజర య్యారు. పరీక్షల్లో నిబంధనలు పాటించని 18,364 మందిని పబ్లిక్ సర్వీస్ కమిషన్ అనర్హులుగా ప్రకటించింది.మిగిలిన 2,49,557 మంది అభ్యర్థులతో మార్చి 14న జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ విడుదలైంది. ఏప్రిల్ నెలాఖరుకు అన్ని నియామకాలు పూర్తి చేయాలని కమిషన్ భావించినా గ్రూప్-1పై న్యాయవివాదాలు రావడంతో గ్రూప్ 2, గ్రూప్ 3 ఉద్యోగాలకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆలస్యమైంది.గ్రూప్-1 నియామక ప్రక్రియ పూర్తి కాకుండా గ్రూప్-2, 3 ఎంపికలు ప్రారంభిస్తే పోస్టుల్లో ఖాళీలు మిగిలిపోతాయని కమిషన్ భావిస్తోంది.

## ఎన్నిసార్లైనా ప్రధానిని కలుస్తా.. నిధులు తెస్తా

-మొదటిపేజీ తరువాయి

సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందన్నారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచామని.. జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని... నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. మెదక్ జిల్లా పేరు చెబితేనే ఇందిరమ్మ గుర్తొస్తుంది అని ముఖ్యమంత్రి అన్నారు. మెదక్ ప్రజలను కాంగ్రెస్ ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుంటుందన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేశామని తెలిపారు. జహీరాబాద్‌కు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్ష చేస్తామన్నారు. భవిష్యత్‌లోనూ మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.

"పటాన్‌చెరు ప్రాంతం మినీ ఇండియాలాంటిది. ఈ ప్రాంతంలో ఇందిరమ్మ ప్రధానిగా ఉన్నప్పుడే అభివృద్ధి జరిగింది. సింగూరు ప్రాజెక్టును ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతాం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులకు రుణమాఫీ చేయడంతోపాటు రైతు భరోసా అమలు చేశాం. ఐదేళ్లలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తాం. అదానీ, అంబానీలతో పోటీపడి వ్యాపారం చేసేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కేంద్ర సాయం తీసుకుంటాం. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధిని సాధించగలం. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తా. ఎవరేం అనుకున్నా నాకు ఇబ్బంది లేదు. చక్కెర పరిశ్రమ కోసం సహకార సంఘం ఏర్పాటు చేసుకుంటే.. నిమ్జ్‌లో 100 ఎకరాలు కేటాయించడంతోపాటు నిధులు కూడా మంజూరు చేయిస్తా" అని సీఎం అన్నారు.

సింగూరు ప్రాజెక్ట్‌ను ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామన్నారు. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులను అప్పుల బాధ నుంచి తప్పించామని.. రైతు భరోసా పథకం అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అన్నారని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు కంకణం కట్టుకున్నామని స్పష్టం చేశారు.

ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడితే కుటుంబాలు బాగుపడతాయని తెలిపారు. ఐదేళ్లలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. 'మీరు అండగా ఉండండి... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది' అని వెల్లడించారు. గత ప్రభుత్వ నేత అలిగి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారంటూ విమర్శించారు. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామన్నారు. ప్రతిపక్ష నేతల అసెంబ్లీకి రావాలని... సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర, కొండా సురేఖ పాల్గొన్నారు.

## రెండు రాష్ట్రాల రైతులకు మేలు చేయాలనేదే మా ఉద్దేశం

**హైదరాబాద్:** ఎర్రమంజిల్‌లోని పౌరసరఫరాలశాఖ భవన్‌లో తెలంగాణ, ఏపీ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నాదెండ్ల మనోహర్ బేటీ అయ్యారు. అనంతరం నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ.. వినియోగదారులకు మేలు రకమైన బియ్యం అందుబాటు ధరలో ఉండాలనేదే తమ ఉద్దేశమని చెప్పారు. ఏపీలో జూన్ 12 నుంచి పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కింద సన్న బియ్యం అందించనున్నట్లు చెప్పారు. "ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు ఉండాలి. ఆస్తులు బదిలీ కావాల్సి ఉంది. 25వేల చ.అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఏపీ సివిల్ సప్లై భవన్‌ను పూర్తిగా తెలంగాణకు అప్పగిస్తున్నాం. తెలంగాణలో టెక్నాలజీలో జరుగుతోన్న మార్పులను మేం అందుకుంటాం. కాకినాడ నుంచి ఫిలిప్పిన్స్‌కు బియ్యం ఎగుమతి చేస్తున్నాం. దానికి అవసరమైన అన్ని సౌకర్యాలపై చర్చించాం. రెండు రాష్ట్రాల రైతులకు మేలు చేయాలనేదే మా ఉద్దేశం"అని మంత్రి నాదెండ్ల తెలిపారు. నాదెండ్ల ఆధ్వర్యంలోనే ఉమ్మడి ఏపీలో తెలంగాణ బిల్లు పాసైందని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గుర్తుచేశారు. ఆ క్రెడిట్ అప్పటి స్పీకర్‌గా ఉన్న నాదెండ్లకే ఇవ్వాలన్నారు. "ఇరు రాష్ట్రాల పౌరసరఫరా విధానాలు, ఉపయోగించే టెక్నాలజీ గురించి చర్చ జరిగింది. అంతర్రాష్ట్రాల మధ్య ధాన్యం అక్రమ రవాణా కట్టడి గురించి మాట్లాడాం. ఆస్తుల బదిలీపై కూడా చర్చించాం. రాష్ట్ర విభజనలో సివిల్ సప్లై బిల్డింగ్‌లో సగం ఏపీకి వెళ్లింది. జూన్ 1 నుంచి భవనం మొత్తం తెలంగాణకు అప్పగించనున్నారు. ఇకపై ఆహార, అనుబంధ శాఖలన్నీ ఈ కార్యాలయంలోనే ఉండనున్నాయి. శాంతి శిఖర అపార్ట్‌మెంట్‌లో 16 ఫ్లాట్స్ ఉన్నాయి. అవి తెలంగాణకే రాబోతున్నాయి."అని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

## కవిత వేరు కుంపటేనా

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత? పార్టీ అధినేత కేసీఆర్ కు లేఖ రాశారు. పార్టీలోని పరిస్థితులను ఇందులో ప్రస్తావించారు. కొన్ని పాజిటివ్ అంశాలను పేర్కొంటూనే?. మరికొన్ని లోపాలను సూటిగా ఎత్తి చూపారు. కవిత రాసిన లేఖ బయటికి రావటంతో?. బీఆర్ఎస్ లో అసలేం జరుగుతోందన్న చర్చ హాట్ టాపిక్ గా మారింది.తెలంగాణ రాజకీయాల్లో సంచలన పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన ఓ లేఖ? ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఏకంగా పార్టీ అధినేత, తండ్రి అయిన కేసీఆర్ కే ఈ లేఖను సంధించారు. పార్టీలోని పరిస్థితులను వివరించే ప్రయత్నం చేశారు. కవిత తీరుపై రాజకీయవర్గాల్లోనే కాదు సొంత పార్టీలోనూ చర్చ జరుగుతోంది. పార్టీ పగ్గాల విషయంలోనే ఇదంతా జరుగుతుందా..? అన్న డిస్కషన్ కూడా తెరపైకి వస్తోంది. ఇప్పటివరకు పార్టీలో కేసీఆర్ తర్వాత?. కేటీఆర్, హరీశ్ రావ్ అంతా తామై నడిపిస్తున్నారు. భవిష్యత్తులో వీరిలోనే ఒకరికి పార్టీ పగ్గాలు అప్పగించే అవకాశం లేకపోలేదు. ఈ విషయంలో కవితకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..? అన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే కవిత కొత్త పార్టీ పెట్టే ఆలోచనలో కూడా ఉన్నారనే ఊహాగానాలు తెరపైకి వస్తున్నాయి. ఈ కోణంలోనే ఆమె? ఇదంతా చేస్తున్నారనే వాదన కూడా వినిపిస్తోంది.ఓవైపు పాజిటివ్ అంశాలను ప్రస్తావిస్తూనే?. మరోవైపు లోపాలను సూటిగా చూపారు. ఇందుకు సంబంధించిన ఓ లేఖ బయటికి రావటంతో?. అసలు బీఆర్ఎస్ లో ఏం జరుగుతోంది?? కుటుంబ విభేధాలు తారాస్థాయికి చేరాయా..? మరేమైనా పరిణామాలు చోటు చేసుకోబోతున్నాయా..? వంటి అంశాలు తెరపైకి వస్తున్నాయి'మై డియర్ డాడీ' అంటూ ఎమ్మెల్సీ కవిత ఆరు పేజీల లేఖ రాసినట్లు తెలుస్తోంది. పాజిటివ్, నెగెటివ్ ఫీడ్ బ్యాక్ అంటూ వివరంగా లేఖ రాశారు. ఎల్కతుర్తి సభ గురించి ఇందులో పలు అంశాలను ప్రస్తావించారు. ఓ రకంగా సభ నిర్వహణ తీరుపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. సభా వేదికపై పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. పార్టీ ఆవిర్భావం నుంచి అండగా నిలిచిన నాయకులు, ధూంధాం కార్యకర్తలు ప్రసంగించి ఉంటే.. అది శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపి ఉండేదన్నారు.పార్టీ లీడర్స్‌కు యాక్సెస్ ఇవ్వడం లేదంటూ కవిత తన లేఖ ద్వారా కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. బీజేపీపై 2 నిమిషాలే మాట్లాడడంతో అనుమానాలు బలపడుతున్నాయని? బీజేపీ వల్ల తాను కూడా చాలా ఇబ్బందిపడ్డాను అని గుర్తు చేశారు. సభా వేదిక నుంచి బీజేపీని టార్గెట్ చేసి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేయకుండా బీజేపీకి మద్దతు ఇచ్చిందనే సందేశాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లిందన ఇది పార్టీకి ప్రతికూలంగా మారిందని కవిత గుర్తు చేశారు.వక్ఫ్ బిల్లుపై మాట్లాడి ఉంటే బాగుండేదని? బీసీలకు 42 శాతం కోటా అంశం విస్మరించినట్లు కవిత తన లేఖలో గుర్తు చేశారు.ఎస్సీ వర్గీకరణపై కూడా మాట్లాడలేదని చెప్పారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పార్టీకి నిర్దిష్టమైన కార్యక్రమాలు, మార్గదర్శకాలు అవసరమని అంతా భావించారని కానీవరంగల్ సభలో అలాంటి స్పష్టత కొరవడిందని ప్రస్తావించారు. తెలంగాణ తల్లి విగ్రహం మార్చడం, తెలంగాణ గీతం విషయం వంటి అంశాలను కూడా ఇందులో పేర్కొన్నారు.ప్రస్తుతం అమెరికా పర్యటనలో కవిత ఉన్నారు.ఆమె విదేశాల్లో ఉంటున్న సమయంలో లేఖ బయటికి రావటంతో? బీఆర్ఎస్ పార్టీ నేతలు, శ్రేణులు ఉలికిపాటుకు గురవుతున్నారు.

# జిల్లాలో గంజాయిపై ఉక్కు పాదం

గంజాయి సేవించే వారిని కనుగొనందుకు కొత్తగా గంజాయి టెస్టింగ్ కిట్ల వాడకం

రానున్న విద్యా సంవత్సరంలో అన్ని పాఠశాలలు, కళాశాలలో యాంటి డ్రగ్ కమిటీల ఏర్పాటు చేయాలి.

మాదకద్రవ్యాలు ప్రజల ఆరోగ్యాన్నీ, భవిష్యత్తును నాశనం చేస్తాయి... గంజాయి వ్యాపారం చేసిన, సేవించిన, పండించిన వారిపై కఠిన చర్యలు తప్పవు.

గంజాయి పండించే వారికి ప్రభుత్వ పథకాలు రాకుండా చర్యలు.

ఇప్పటివరకు జిల్లాలో 50 గంజాయి కేసులు నమోదు కాగా అందులో దాదాపు 26 కిలోల గంజాయి, 230 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

మాదకద్రవ్యాల కేసులలో జిల్లాలో ఇప్పటివరకు 90 మంది అరెస్ట్.: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.





**రిపబ్లిక్ హిందుస్థాన్, ఆదిలాబాద్:** మాదక ద్రవ్యాలను ఉక్కు పాదంతో అని చేయ్యాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గంజాయి మరియు మాదకద్రవ్యాలను అరికట్టడం జరుగుతుంది. అందులో భాగంగానే ఈరోజు భీంపూర్ మండలం తాంసి (కే) గ్రామం లో మంచి కంటి అశోక్ మరియు ఓంకార్ల వ్యవసాయ భూమిలో గంజాయి మొక్కలు సాగు చేస్తున్నారని వెళ్లగా 30 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకొని వారిద్దరిపై భీంపురం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపడం జరిగింది. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా గంజాయి ని అరికట్టడానికి జిల్లా పోలీసు సిబ్బంది షీ టీం సిబ్బంది ప్రత్యేకంగా గ్రామ గ్రామీణ పోలీసు మీకోసం కార్యక్రమాల నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తుంది. ప్రజలు మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రత్యేక చర్యలను తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈరోజు వరకు జిల్లాలో దాదాపు 50 గంజాయి కేసులు నమోదు కాగా అందులో 107 మంది పై కేసులు కాగా ఇప్పటివరకు 90



మంది అరెస్టు అయ్యారని వారి వద్ద నుండి దాదాపు 26 కిలోల ఎండు గంజాయి, 230 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు . గంజాయిని అరికట్టేందుకు ప్రత్యేకంగా కళాశాలలో విద్యా ప్రాంగణాలలో విద్యార్థులు, పోలీసులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల తో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా గంజాయిని సేవించడం, పండించడం, వర్తకం చేయడం, వ్యాపారం చేయడం లాంటివి నిషేధంగా వాటిని నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతూ జిల్లాలో గంజాయిని రూపమాపడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో గంజాయిని సేవించిన వారిని పట్టుకునేందుకు ప్రత్యేకంగా గంజాయి కిట్లను ఉపయోగిస్తూ పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. గంజాయి పండించిన వారికి ప్రభుత్వ పథకాలు ఎలాంటివి అందకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటూ జిల్లా కలెక్టర్ గారికి నివేదిక సమర్పించినట్లు తెలిపారు. ఎలాంటి సమాచారాన్ని మెసేజ్ యువర్ ఎస్పీ కార్యక్రమంలో అందించబడిన వాట్సప్ ద్వారా 8712659973 నెంబర్ కి అందించవచ్చు, ఈ నెంబర్ జిల్లా ఎస్పీ గారి పర్యవేక్షణలో ఉంటుంది. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి తెలిపారు.

# ఈడీ చిక్కుల్లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

# విమర్శలు మొదలు పెట్టిన కేటీఆర్





**హైదరాబాద్ :** కాంగ్రెస్‌ను చికాకు పెడుతున్న కేసుల్లో నేషనల్ హెరాల్డ్ కేసు ఒకటి. ఇందులో నిందితులుగా రాహుల్ గాంధీ, సోనియా గాంధీతోపాటు మరో ఐదుగురు ఉన్నారు. ఇప్పుడు ఈ కేసులో తెలంగాణ ముఖ్యమంత్రికి కూడా భాగం ఉందని ఈడీ పేర్కొనడంతో సంచలనంగా మారుతోంది. దీంతో ప్రతిపక్షాలు కూడా విమర్శలు ఎక్కుపెడు తున్నాయి. నేషనల్ హెరాల్డ్ కేసులో గత నెలలోనే ఈడీ ఛార్జ్‌షీట్‌ను కోర్టుకు సమర్పిం చింది. ఇందులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీతోపాటు ఐదుగుర్ని నిందితులుగా చేర్చింది. కానీ ఈ కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పవన్ బన్సల్, చనిపోయిన నేత అహ్మద్ పటేల్ పేర్లు రావడం ఇప్పుడు సంచలనంగా మారుతోంది. యంగ్ ఇండియా సంస్థ ఏర్పాటు చేసి అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ ఆస్తులు కొట్టేయడానికి యత్నించారని ఈడీ ఆరోపిస్తోంది. ఈ ఆస్తుల విలువ దాదాపు రెండు వేల కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ యంగ్ ఇండియా సంస్థ ఏర్పాటులో చాలా మంది కాంగ్రెస్ నేతలు భాగమయ్యారని 2019-22 మధ్య విరాళాల రూపంలో డబ్బులు వసూలు చేశారని పేర్కొంది ఈడీ. పదవులు, ఇతర ప్రయోజనాలు ఎర చూపించి డబ్బులు వసూలు చేసినట్టు పేర్కొంది. అందులో అప్పటి పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి, పవన్ బన్సల్, అహ్మద్ పటేల్ భాగమయ్యారని తెలిపింది. పూర్తి స్థాయి విచారణ తర్వాత ఈ విషయాన్ని ఛార్జిషీట్‌లో పెట్టినట్టు ఈడీ వెల్లడించింది. ఈ కేసులో విచారణలో భాగంగా గతంలో సుదర్శన్‌రెడ్డి, షబ్బీర్ అలీ, అంజన్ కుమార్ యాదవ్, గీతారెడ్డి, గాలి అనిల్ కుమార్‌ను కూడా ఈడీ విచారించింది. ఇప్పుడు ఈడీ ఛార్జ్‌షీట్‌ను అస్త్రంగా మార్చుకుంటోంది బీఆర్ఎస్. ఈ విషయంపై కేటీర్ ట్వీట్ చేశారు. రేవంత్ రెడ్డి అవినీతి ఈడీ కేసుతో తేటతెల్లమైందని పేర్కొన్నారు." యంగ్ ఇండియా సంస్థకు విరాళాలు ఇస్తే పదవులు ఇప్పిస్తానని రేవంత్ రెడ్డి ప్రలోభ పెట్టినట్టు ఈడీ నమోదు చేసిన చార్జిషీట్‌తో సీఎం అవినీతి సామ్రాజ్యం బట్టబయలైంది. అధికారం కోసం ముఖ్యమంత్రి కాకముందే కాంగ్రెస్ పార్టీ పెద్దలకు వందల కోట్లు కట్టబెట్టిన వ్యవహారం కుండబద్దలు కొట్టినట్లైంది. వందల కోట్లతో మొదలైన రేవంత్ అవినీతి బాగోతం గత ఏడాదిన్నరలో సీఎం పదవిని అడ్డం పెట్టుకుని ఏకంగా వేల కోట్లకు చేరింది. దివ్యమైన తెలంగాణని దివాళా తీసి వేల కోట్లు కొల్లగొట్టడం వల్లే ఈడీ కేసులో రేవంత్ రెడ్డి అడ్డంగా ఇరుక్కుపోయారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి ? పొంగులేటి తరహాలో చీకట్లో బీజేపీ పెద్దల కాళ్లు పట్టుకుంటారా అంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఈడీ, కేవలం చార్జిషీటులో పేరు పెట్టడం వరకే పరిమితం అవుతుందా ? లేక రేవంత్ రెడ్డిని విచారణను పిలిచి మొత్తం అవినీతి కుంభకోణాలను కక్కిస్తుం దా ??" అని అనుమానం వ్యక్తం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో రోజురోజుకూ పేట్రేగిపోతున్న అంతర్గత కుమ్ములాటలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కకావికలమైందన్నారు కేటీఆర్. పెరిగిపోతున్న తిరుగుబాట్లతో సీఎం కుర్చీ ఎప్పుడూ కూలిపోతుందో అనే భయం రేవంత్ రెడ్డిని అడుగడుగునా వెంటాడుతోందని విమర్శించారు. ఏం చేయాలో తెలియని దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్న కాంగ్రెస్, ముఖ్యమంత్రి.. అటెన్షన్ డైవర్షన్ కోసం రోజురోజుకూ చేస్తున్న చిల్లర చేష్టలు, కొత్త కుట్రలకు తెరపడినట్టేనని అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్ కు పిల్లనిచ్చిన మామ సూదిని పద్మారెడ్డియే స్వయంగా కాళేశ్వరంలో అవినీతి జరగలేదనడంతో ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ పార్టీ ఫ్యూజులు ఒక్కసారిగా ఎగిరిపోయినట్టు అయిందన్నారు కేటీఆర్. కమిషన్లు లేనిదే ప్రభుత్వంలో ఒక్కటంటే ఒక్క ఫైలు కదలడం లేదని స్వయంగా కేబినెట్ మంత్రి కొండా సురేఖ కుండబద్దలు కొట్టడంతో కాంగ్రెస్ నిర్వాకాలన్నీ వరుసగా వెలుగుచూస్తున్నాయని తెలిపారు. 30 శాతం పర్సెంటేజీలు ఇవ్వనిదే సొంత ప్రభుత్వంలో పనులు కావడం లేదని సాక్షాత్తూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆ పార్టీ బట్టలిప్పడంతో కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. నాలుగు కోట్ల ప్రజల ముందు ముఖ్యమంత్రి అవినీతి బాగోతం బట్టబయలు కావడంతో కుడితిలో పడిన ఎలుకలా కాంగ్రెస్ పార్టీ కొట్టుకుంటోందని ఎద్దేవా చేశారు కేటీఆర్. పచ్చని రాష్ట్రంలో చిచ్చుపెట్టడమే కాకుండా వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీచేస్తూ, పేదల జీవితాలతో చెలగాటమాడుతున్న ముఖ్యమంత్రి పాపం పండింది... చివరికి ధర్మం గెలుస్తుందని అభిప్రాయపడ్డారు

## అక్రమాలు చేస్తే చర్యలు తప్పవు

**హైదరాబాద్ :** తెలంగాణలో పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అందించనుంది. ఈ పథకం కోసం లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం వీటిని నిశితంగా పరిశీలించి.. అర్హులైన వారికి ఇళ్లను మంజూరు చేసే ప్రక్రియ ప్రారంభించింది మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అక్రమాలు జరిగితే.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో ఎక్కడైనా అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తే.. వాటిని మంజూరు చేసిన అధికారులపైనే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అవసరమైతే అలాంటి అదికారుల సర్వీసు రద్దు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వస్తే.. ముందుగా సదరు అధికారిని సస్పెండ్ చేస్తామని.. ఆ తర్వాత నిజనిర్ధారణ చేసి.. ఆరోపణలు వాస్తవమని తేలితే.. అలాంటి అధికారిని సర్వీస్ నుంచి రిమూవ్ చేస్తామని వెల్లడించారు. గురువారం ఖమ్మం కలెక్టరేట్ లో మీడియాతో మాట్లాడుతూ పొంగులేటి ఈ వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వం భూభారతి, ఇందిరమ్మ ఇండ్లను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని చెప్పారు. భూభారతి అమలుపై ప్రత్యేక నిఘా ఉంటుందని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుకు సంబంధించి.. మూడు, నాలుగు దశల్లో క్రాస్ చెక్ చేసిన తర్వాతే అర్హులకు ఇండ్లు కేటాయిస్తున్నామన్నారు. జూన్ 2న రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి ఇండ్లలో గృహ ప్రవేశాలు చేసేలా వేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా పొంగులేటి చెప్పుకొచ్చారు. ఇప్పటి వరకు 1.95 లక్షల లబ్ధిదారులను గుర్తించామన్నారు. మిగిలిన వారిని ఈ నెలాఖరు లోపు ఎంపిక చేస్తామని తెలిపారు.

## కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు: ఎంపీ ఈటెల రాజేందర్, బీజేపీ నాయకులతో కాశీ పండితుల గంగా హారతి





**రిపబ్లిక్ హిందుస్థాన్, జయశంకర్ భూపాలపల్లి :** జిల్లాలోని కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాలు ఎనిమిదో రోజున కూడా భక్తులతో కిటకిటలాడాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి, శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి మరియు శుభనంద దేవి సరస్వతి ఆలయాల్లో దర్శనం చేసుకుని పునీతులయ్యారు. ఈ రోజు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్, మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, బీజేపీ నాయకుడు ప్రదీప్ రావు తదితరులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానం చేసి, శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుష్కరాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కాశీ పండితులచే సరస్వతి ఘాట్ వద్ద నిర్వహించిన నవరత్న మాల గంగా హారతి కార్యక్రమంలో వీరు పాల్గొన్నారు. ఈ హారతిని తిలకించేందుకు దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులు సాయంత్రం వరకు ఆసక్తిగా ఎదురుచూసి, భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, పుష్కరాలకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణంలో అనుభవాన్ని అందించింది.

## టిటిడి ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యునిగా దివాకర్ రెడ్డి ప్రమాణస్వీకారం

**తిరుమల :** టిటిడి ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యునిగా తుడ ఛైర్మన్ దివాకర్ రెడ్డి శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి చెంత టిటిడి అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. దివాకర్ రెడ్డి శ్రీవారిని దర్శించుకున్న అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం అదనపు ఈవో శ్రీవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్నిఅందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, బోర్డు సెల్ డిప్యూటీ ఈఓ ప్రశాంతి, విజిఓ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ఓఎస్‌డీనంటూ మోసం

**హైదరాబాద్ :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేరుతో మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతను మాజీ రంజీ క్రికెట్ ప్లేయర్. గతంలో కూడా ఇలాంటి మోసాలకు పాల్పడినట్టు రికార్డు ఉంది. శ్రీకాకుళం జిల్లా బుడమూరు నాగరాజు అనే వ్యక్తి మరోసారి మోసాలు చేస్తూ పోలీసులకు చిక్కాడు. ఈసారి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేరు చెప్పి వివిధ సంస్థల నుంచి వసూళ్లకు పాల్పడినట్టు కేసు నమోదు అయింది. ఈ మేరకు గురువారం పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓఎస్‌డీని అని చెప్పుకొని వివిధ సంస్థల నుంచి వసూళ్లకు పాల్పడ్డాడు. ఆంధ్రా రంజీ మాజీ క్రికెటర్ అయిన నాగరాజుది శ్రీకాకుళం జిల్లా నర్సన్నపేట. ఇలా ప్రముఖుల పేర్లు చెప్పుకొని ఈజీగా డబ్బులు సంపాదించే మోసాలు ఎప్పటి నుంచో చేస్తున్నాడు. గతంలో ఇలాంటి కేసుల్లోనే ఇరుక్కున్నాడు. అయినా తన బుద్ధి మార్చుకోలేదు. మళ్లీ అలాంటి ప్రయత్నం చేసి అరెస్టు అయ్యాడు. ఈసారి కూడా సీఎం రేవంత్ రెడ్డి పేరు చెప్పి వసూళ్లకు ప్రయత్నించాడు. రేవంత్ రెడ్డి ఓఎస్‌డీ పేరుతో ఫేక్ మెయిల్ ఐడీలు, ఇతర గుర్తింపు కార్డులు సృష్టించి వివిధ సంస్థలను బెదిరించాడు. వ్యాపారులకు ఫోన్‌లు చేసి వసూళ్ల దందా మొదలు పెట్టాడు. కొందరు వ్యాపారులు ఆరా తీస్తే ఇదంతా ఫేక్ అని తెలిసింది. దీంతో విషయాన్ని సీఎంవో అధికారులకు చేరవేశారు. ముఖ్యమంత్రి పేరుతో దందా చేస్తున్న వ్యక్తిపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు అందింది. కేసు నమోదు చేసిన పోలీసులు నాగరాజుపై నిఘా పెట్టి అరెస్టు చేశారు. శ్రీకాకుళంలో ఉండగానేపోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి హైదరాబాద్ తీసుకొచ్చారు. అతని వద్ద ఉన్న ఫోన్, ఇతర గాడ్జెట్స్‌ను సీజ్ చేశారు. నాగరాజు గతంలో కూడా ఇలాంటి మోసాలకు పాల్పడ్డాడు. 2020లో ప్రముఖుల పేర్లు చెప్పుకొని వ్యాపారులను బెదిరించి డబ్బులు వసూళ్లు చేసేందుకు యత్నించాడు. అప్పుడు కూడా కేసులు నమోదు అయ్యాయి. ప్రస్తుతం అతనిపై నాన్‌బెయిల్‌బుల్ వారెంట్ నాంపల్లి కోర్టులో పెండింగ్‌లో ఉంది. ఒకటికాదు రెండు కాదు పదిహేనుకుపైగా కేసుల్లో ఇతని ప్రమేయం ఉందని పోలీసులు చెబుతున్నారు.

## మెట్రో కొత్త చార్జీలు

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో అధిక మంది జనాలు మెట్రోల్లో ప్రయాణిస్తుంటారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా సులువుగా గమ్యస్థానాల్ని చేరడానికి మెట్రో మార్గాన్ని ఎంచుకుంటున్నారు. అయితే తాజాగా మెట్రోల్లో చార్జీలను పెంచుతూ యాజమాన్యం ప్రకటన జారీ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై సర్వత్రా వ్యతిరేకత రావడంతో ఎల్ అండ్ టీ యూటర్న్ తీసుకుంది. పెంచిన మెట్రో చార్జీలను సవరించిన హైదరాబాద్ మెట్రో సంస్థ.. శుక్రవారం కొత్త చార్జీల చార్టును విడుదల చేసింది. ఇందులో 10 శాతం డిస్కౌంటు ఇస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. తగ్గిన చార్జీలు మే 24వ తేదీ నుంచి అమలులోకి రానున్నట్టు మెట్రో రైలు సంస్థ ప్రకటించింది. ఈ మేరకు కొత్త చార్జీలు విడుదల చేసింది.

జోన్ వారీగా ఫేర్ ఫిక్సేషన్ కమిటీ నిర్ణయించిన పెంపునకు సంబంధించి ప్రయాణికులకు 10 శాతం డిస్కౌంటు ఇస్తూ ఈ మేరకు ప్రకటన జారీ చేసింది. మే 24 నుంచి పేపర్ క్యూఆర్/టోకెన్, డిజిటల్ టికెట్లు, స్మార్ట్ కార్డులు.. అన్ని చెల్లింపులకు వర్తిస్తుంది. ప్రయాణికులు స్మార్ట్ కార్డులు, డిజిటల్ ప్లాట్‌ఫాంలను ఉపయోగించి స్మార్ట్‌గా ప్రయాణించాలని ప్రయాణికులకు మెట్రో సంస్థ విజ్ఞప్తి చేసింది. నగర వాసులకు సురక్షితమైన, విశ్వసనీయమైన, అందుబాటు స్థాయిలో చార్జీలతో మెట్రో సేవలను అందించాలన్న లక్ష్యంతో ఎల్ అండ్ టీ మెట్రో రైల్ (హైదరాబాద్) లిమిటెడ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఇతర వివరాలు అధికారిక వెబ్‌సైట్ లిలిలి.శ్రీబివబితీసీ.ఇనీఎలో చెక్ చేసుకోవచ్చు.

Printed , Publisher , Edited and Owned by Rathod Raju , Printed at Jai Bhavani Printing Press , H.No. 2-42, Village : Jamidi Mdl. Ichoda Dist. Adilabad., State Telangana , Pin code – 504 307 ( T.S.) ,
TITLE CODE : TELTEL02020EDITOR : RATHOD RAJU , Contact Numbers : 9908940762 , 8985614333 . Email : republichindustan.rh@gmail.com , www.republichindustan.in ,